తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
31 జూలై 2025
పేజీలు : 10



# 'కొత్త రేషన్' కల సాకారం

## మంత్రి డా. వాకిటి శ్రీహరి



**వనపర్తి బ్యూరో జూలై 30 జనంసాక్షి**

పది సంవత్సరాల నుండి నిరుపేదలు కళ్లలో వత్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్న తెల్ల రేషన్ కార్డుల కల రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చిందని తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, డెయిరీ అభివృద్ధి, క్రీడలు, యువ జన సేవలు, మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలంలోని మార్కెట్ యార్డులో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డుకు అర్హత ఉండి దరఖాస్తులు చేసుకున్న అనేక మంది పేద ప్రజలకు గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు జారీ చేయలేదని దాని వల్ల వారు ఎంతో నష్టపోయారన్నారు. ఈ ప్రభుత్వం అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా తెల్ల రేషన్ కార్డులు ఉన్న వారికి ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేస్తుందని తెలియజేశారు. తెల్ల రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా కార్డులు ఇవ్వడంతో పాటు వారి అభిప్రాయాలను అడిగారు. స్పందించిన లబ్ధిదారులు రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకొని 10 సంవత్సరాలు అయినప్పటికీ కార్డులు ఇవ్వలేదని, ఈ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు పొందడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఆత్మకూరు మండలంలో కొత్తగా ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించడానికి స్థలం కేటాయించమని జిల్లా కలెక్టర్ కు ప్రతిపాదనలు చేస్తే గట్టిగా కృషి చేసి ఇరిగేషన్ శాఖకు సంబంధించిన 4 ఎకరాల స్థలం ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించారని అందుకు జిల్లా కలెక్టరు ను ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న పేదలకు ఇప్పుడు రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. తెల్ల రేషన్ కార్డుతో పాటు లబ్ధిదారులకు రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని, వర్షాకాలంలో మూడు నెలల బియ్యం ఒకేసారి అందజేయడం జరుగుతోందన్నారు. ఆత్మకూరు మండలానికి ఇప్పుడు 3500 రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని ఇందులో ఇప్పటికే ఉన్న 2000 కార్డుల వారికి కొత్తగా వారి కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసి ఇవ్వడం జరిగిందన్నారు. కొత్తగా 565 కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు అనేది నిరంతర ప్రక్రియ అని ఇంకా ఎవరైనా కార్డు మంజూరు కానివారు మిగతా 2లో..



# రంగసముద్రం జలాశయాన్ని పరిశీలించిన మంత్రి జూపల్లి

**శ్రీరంగాపూర్ జూలై 30 (జనం సాక్షి)**

వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలంలోని రంగసముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. వీపనగండ్ల, చిన్నంబావి మండలాలకు సాగునీరు అందించే భీమా కెనాల్‌కు నీటిని విడుదల చేయడం లేదని రైతులు మంత్రి జూపల్లికి ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ఇవాళ రంగ సముద్రం బ్యా లెన్సింగ్ రిజర్వాయర్‌ను క్షేత్రస్థాయిలో పరిలిశీలించారు. నీటి విడుదలకు జాప్యం చేసిన సాగునీటి అధికారులపై మంత్రి తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రిజర్వాయర్‌లో నీళ్లు ఉన్నప్పటికి, సాగునీటి అవసరాలకు అనుగుణంగా నీటిని ఎందుకు విడుదల చేయలేదని నిలదీశారు. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతమైతే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయకట్టు అవసరాలకు అనుగుణంగా నీటిని విడుదల చేయాలని, రోజు వారీగా ఎంత నీటిని విడుదల చేస్తున్నారో దాని లాగ్ బుక్ లో నమోదు చేయాలన్నారు. మంత్రి జూపల్లి వెంట ఎస్ఇ శ్రీనివాస్ రెడ్డి, ఇఇ కేశవ రావు, డీఇలు కిరణ్ కుమార్, రాజ్ కుమార్, ఏఇఇ వినయ్ కుమార్, ఏఇ అక్షయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ గుర్తింపు యాప్ ద్వారా పెన్షన్లు

## ముఖ గుర్తింపుతో పెన్షన్ ఇవ్వడంతో అక్రమాలకు చెక్
## మున్సిపల్ వార్డు కార్యాలయం సందర్శిన
## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 30 (జనం సాక్షి)**

ముఖ గుర్తింపు యాప్ ద్వారా పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. బుధవారం సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని పోతిరెడ్డిపల్లి వాడు కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. ముఖ గుర్తింపు యాప్ ద్వారా పెన్షన్లు ఇవ్వడం వల్ల అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు అన్నారు. వృద్ధులు వికలాంగులు, ఒంటరి మహిళ లకు ప్రభుత్వం ఆర్థికంగా చేయూతని ఇవ్వాలన్న ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ప్రభుత్వ చేయూత పెన్షన్లను ముఖ గుర్తింపు ప్రత్యేక ఆప్



ద్వారా అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈముఖ గుర్తింపు యాప్ తో పెన్షన్లు ఇవ్వడం వల్ల వృద్దులు వేలిముద్రలు రాని వారికి ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. ప్రభుత్వం నిరుపేద మిగతా 2లో..



# నాబార్డ్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

**ఉప్పునుంతల జనం సాక్షి :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉప్పునుంతల నాబార్డ్ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. నాబార్డ్ ఎజిఎం అధికారి శ్రీనివాస్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరం 30.03. 2025 నాటికి జరిపిన అన్ని లావాదేవీలు, రికార్డులను పరిశీలించి అన్ని వివరాలను అధ్యక్షు లు సత్తు భూపాల్ రావు సీఈవో రవీందర్ రావును అడిగి తెలుసుకోవడం జరిగిందని అన్నారు. అదేవిధంగా కార్యాలయంలోని అన్ని విభాగాలను రికార్డు రూమ్, లాకర్ రూమ్, ఎరువుల గోదాంలను పరిశీలించి తనిఖీలు నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. నాబార్డ్ అధికారులు, వ్యవసాయ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం, నూతన రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత

## మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించడంలో రాజీ పడొద్దు
## పశు వైద్య సేవలు విస్తృత పరచాలి
## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్, జులై 30 (జనం సాక్షి):**

సన్న బియ్యం, నూతన రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత కలుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం హవేలీ ఘన్పూర్ మండలంలో కలెక్టర్ విస్తృ తంగా పర్యటించి ముందుగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మెదక్ ఆర్‌డిఓ రమాదేవి, తాసిల్దార్ సింధు రేణుక, ప్రజా ప్రతినిధులతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హవేలీ ఘన్పూర్ మండలంలో అర్హత కలిగిన వారికి 650 రేషన్ కార్డులు అందించడం జరిగిం



దని, కుటుంబ సభ్యుల పేర్లు నమోదు 1917 మందికి చేయడం జరిగిందన్నారు. కుచన్ పల్లి గ్రామంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,33 మందికి ఇవ్వడం జరిగిందని, కొత్తగా కుటుంబ సభ్యుల పేరు నమోదు కొరకు 114 చేయడం జరిగిందన్నారు. ప్రజా పాలనలో మిగతా 2లో..



## దేవాలయ నిర్మాణానికి విరాళం

**కల్వకుర్తి జులై 30(జనం సాక్షి) :** కల్వకుర్తి మండలం లింగసానిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం- హనుమాన్ దేవాలయం నిర్మాణానికి కల్వకుర్తి మాజీ శాసన సభ్యులు జైపాల్ యాదవ్ తరపున 20 వేల రూపాయల ను మాజీ మార్కెట్ ఛైర్మెన్ సింగం విజయ్ గౌడ్, మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, కాటన్ మిల్ అధ్యక్షులు ఇనేని సూర్యప్రకాష్ రావ్ ,పట్టన అధ్యక్షలు బావండ్ల మధు, శ్రీనివాస్ గౌడ్ శ్రీధర్గ్, కిరణ్ కుమార్ శేఖర్ రెడ్డి శ్రీను చారీ సత్యం రాములు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో 31న స్పాట్ అడ్మిషన్లు

**సంగారెడ్డి జులై 30 (జనం సాక్షి)**



సంగారెడ్డి జిల్లా చిట్కుల్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి. కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. 2025-2026 విద్యా సంవత్స రానికి ఎంపీసీ, బైపీసీ మొదటి సంవత్సరం ఖాళీ సీట్ల భర్తీకి 31 న స్పాట్ అడ్విషన్లు నిర్వహిస్తు - న్నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. పదో తరగతి పరీక్షా ఫలితాలతో 420 పైబడి మార్కులు సాధించిన విద్యార్థులకు అవకాశం ఇస్తున్నట్లు సూచించారు. సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయ్యాక అదేరోజు సాయంత్రం 4. గంటలకు ఎంపికైన విద్యార్థుల జాబితా ప్రకటిస్తామని తెలిపారు. విద్యార్థులు వచ్చేటప్పుడు పదవ తరగతి మెమో, ఇన్కమ్, క్యాస్ట్ , బర్త్ సర్టిఫికెట్ లతో హాజరుకావాలని సూచించారు. ఈ అవకాశం విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కల్పన సూచించారు.

## కల్వకుర్తి మండలం మార్చాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఏర్పాటు



**కల్వకుర్తి జులై 30 (జనం సాక్షి)**

కల్వకుర్తి మండల మాచర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షులుగా మహమ్మద్ దస్తగిరి, ఉపాధ్యక్షులుగా యద్మ శేషిరెడ్డి,పోలే రవి, గుండె బాలకృష్ణయ్య గౌడ్, ఆవ గణేష్, రామాంజనేయులు,కార్యనిర్వహక అధ్యక్షులుగా అదిరాల యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా తాంద్ర వెంకటయ్య, కార్యదర్శులుగా చాకలి శ్రీశైలం, తిరుపతయ్య, మేకల కురుమయ్య, మహమ్మద్ సికిందర్, చెదురుపల్లి శ్రీశైలం,కోశాధికారిగా సుధాకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కొత్తోల్ల పరుష రాములు, టి శ్రీకాంత్ రెడ్డి ,మోటాపురం ఆంజనేయులు ,గొడుగు శ్రీనివాసులు, నామముని శ్రీనివాసులు, గోరేటి చిన్న జంగయ్య ,ఒట్టేపు రామస్వామి, నామని రామకృష్ణ ,తలారి నరేష్, ఏ కిరణ్ రెడ్డి, కొత్తోల్ల చెన్నయ్యా, మోటాపురం రవి, ఓర్సా రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్య సలహాదారులుగా తలసాని లక్ష్మారెడ్డి, రామిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, నిజామోద్దీన్ , పలుస రామచంద్రయ్య గౌడ్, గొడుగు జలాల్, మేకల పాండు, సాధు అంజారెడ్డి, పర్వత రెడ్డి,జి. రాంరెడ్డి,ఆవ రామ చంద్రయ్యా, యాదయ్య గౌడ్ లు నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు, గతంలో అధ్యక్షుడిగా పనిచేసిన తలసాని శ్రీధర్ రెడ్డికి, నూతన అధ్యక్షుడు దస్తగిర్ లకు సన్మానించారు.

# ఏళ్ల 'కొత్త రేషన్' కల సాకారం

ఉంటే మండల అభివృద్ధి అధికారి కార్యాలయం లేదా తహసి ల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకో వాలని సూచించారు. ఇప్పటి వరకు తెల్ల రేషన్ కార్డు లేనికారణంగా నష్టపోయిన ఇంది రమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు తదితర పథకాలకు ఇప్పుడు దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. అంతే కాకుండా మక్తల్ నియోజకవర్గానికి సంబంధించిన ఆత్మ కూరు, అమర్చింత మండలాలకు మంత్రి వర్యులు 400 ఇంది రమ్మ ఇళ్లు మంజూరు చేశారని తెలి యజేశారు. తహసిల్దార్ చాంద్ పాషా, మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






**వనపర్తి బ్యూరో/ఖిల్లా ఘనపురం, జులై 30 జనంసాక్షి**

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం ఖిల్లా ఘన్పూర్ మండల కేంద్రంలో ప్రైవేటు ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లుతో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన రేషన్ కార్డు లబ్ధిదారులకు ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు 6 గ్యారంటీలను అమలు చేస్తోందని తెలిపారు. మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతోపాటు, గృహలక్ష్మి పథకంతో అర్హులైన వారందరికీ 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తుందని చెప్పారు. అదేవిధంగా రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా ఇవ్వడమే కాకుండా గతంలో వారు తీసుకున్న రుణాలు కూడా మాఫీ చేసి వారికే అండగా నిలిచిందన్నారు. యువత కోసం దాదాపు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిందని గుర్తు చేశారు. ప్రతి పేదవాడు నాణ్యమైన సన్న బియ్యం తినాలని ఆలోచనతో రేషన్ కార్డు కలిగిన పేదలందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తుందని చెప్పారు. ఖిల్లా ఘనపూర్‌లో 3489 మంది లబ్ధిదారులతో 520 కొత్త రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమానికి ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వం దాదాపు 10 ఏళ్లపాటు రేషన్ కార్డులను ఇవ్వడం విస్మరించిందని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ అని దీనికి లాస్ట్ డేట్ అనేది లేదని ఎప్పుడైనా అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. రేషన్ కార్డులు ఉన్నవారికి ప్రభుత్వ పథకాలను పొందడానికి సులువు అవుతుందని, కాబట్టి పేదలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియతో పేదలు ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న వారికి లబ్ధి చేకూరనుందని చెప్పారు. సంక్షేమ పథకాల లబ్ధి పొందడానికి రేషన్ కార్డు అవసరం కాబట్టి ఇప్పుడు రేషన్ కార్డుల పంపిణీ ద్వారా కార్డులు తీసుకున్న వారందరూ ప్రభుత్వ పథకాలను పొందవచ్చని కలెక్టర్ గుర్తు చేశారు. అందులో భాగంగానే ఈరోజు ఖిల్లాఘనపూర్లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు కలెక్టర్ చెప్పారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, ఖిల్లా ఘన్పూర్ మండల కాంగ్రెస్ నాయకులు విజయ్, దివ్యాంగుల సంఘం అధ్యక్షులు రమేష్, సింగిల్ విండో చైర్మన్ మురళీధర్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ గుర్తింపు యాప్ ద్వారా పెన్షన్లు

కుటుంబాలకు చెందిన వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు చేయూత ఇవ్వాలని ఉద్దేశంతో చేయూత పథకం వలన ప్రతి నెలా లబ్ధిదారులకు పెన్షన్ డబ్బులను ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు బిల్ కలెక్టర్ లు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ద్వారా నూతనంగా ప్రభుత్వం రూపొందించిన ముఖ గుర్తింపు ప్రత్యేక యాప్ ద్వారా పెన్షన్ అందజేస్తున్నట్లు తెలిపారు. గతంలో పెన్షన్ దారులు మృతి చెందితే సంవత్సరాల తరబడి ప్రభుత్వానికి విషయం తెలియజేయకుండా డబ్బులు స్వాహా చేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఆలాంటి సంఘటనలు ఈ ప్రత్యేక యాప్ ద్వారా ఇక మీదట సాగవు అన్నారు. ఆధార్ కార్డు డేటా అనుసంధానంతో ఈ విధానం ఈ నెల నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కొత్త విధానంలోనే పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పింఛన్ విభాగం సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి పంపిణీ పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఎక్కడైనా సాంకేతిక సమస్యలు అప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఈ వినూత్న ప్రయోగం ద్వారా పింఛన్ లబ్ధిదారులకు నిత్య అవసరాలకు నిధులు సకాలంలో అందేలా అధికారులు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డి ఆర్ డి ఓ సూర్య రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# జేపీసీ ఇచ్చే ప్రతీ పిలుపును ప్రజల పిలుపుగా భావించాలి

- చేర్యాల జేపీసీ చైర్మన్ డా. ఆర్. పరమేశ్వర్
- ఆగస్టు 12న విద్యాసంస్థల బంద్ కు జేపీసీ పిలుపు



**చేర్యాల జులై 30 (జనంసాక్షి) :**
జేపీసీ ఇచ్చే ప్రతీ పిలుపును ప్రజల పిలుపుగా భావించి రెవెన్యూ డివిజన్ సాధన కోసం జరిగే జేపీసీలో ప్రజలు భాగస్వాములు కావాలని జేపీసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం చేర్యాల మండల కేంద్రంలోని జేపీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల విస్తృత సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక, ఆకాంక్షను నెరవేర్చడం కోసం సాగే చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన ఉద్యమంలో ప్రజలు భాగస్వాములై చేర్యాలకు పూర్వ వైభవాన్ని సాధించి రానున్న భవిష్యత్తు తరాలకు చేర్యాల ప్రాంతం యొక్క ఔన్నత్యం సామాజిక, రాజకీయ నేపథ్యం పరిపాలన, గొప్పతనాన్ని రేపటి తరాలకు కళ్లకు కట్టినట్లుగా చూపిస్తూ మనసారా ఆస్వాదించడానికి మాత్రమే ఆగస్టు 12న విద్యాసంస్థల బంద్ కు పిలుపునిస్తున్నా మని పేర్కొన్నారు. కావున నాలుగు మండ లాల పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల బంద్‌కు ఉపాధ్యాయులు, యజమాన్యాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిలుపును ప్రజల పిలుపుగా భావించి అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేపీసీ నాయకులు అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్య నారాయణ, పిల్లి చంద్రం, కత్తుల భాస్కర్ రెడ్డి, జంగిలి యాదగిరి, పోలోజు వెంకటాద్రి, పొన్నబోయిన మమత, కుడిక్యాల బాల మోహన్, వలబోజు నర్సింహ చారి, పెం డ్యాల రాజు, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, కవ్వం నారాయణ రెడ్డి, గడిపే రవి, కర్రె నర్సిరెడ్డి, పీ. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇసుక రవాణాపై మాజీ ఎమ్మెల్యే చిట్టెం గరం గరం



**మాగనూర్(జనం సాక్షి):** మా గనూర్ వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నదని అధికారులు ఏమి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మాగనూర్‌కు వచ్చిన ఆయన ఇసుక రవాణా చూసి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని రాఘవ కన్స్ట్రక్షన్‌కు ఇసుక రవాణాకు ఎవరు అనుమతి ఇచ్చారని తహశీల్దార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు లేకపోతే ఇసుక రవాణాను ఎందుకు అడ్డుకోవడం లేదని అన్నారు. అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరస్తున్నా రా అని నిలదీశారు. ఇసుక రవాణా తో వ్యవసాయం కనుమరుగు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా కాకుండా రైతుల పక్షాన నిలబడాలని అన్నారు. ఇసుక రవాణా ఆపకపోతే ఆందోళన తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు.

## సన్నబియ్యం, నూతన రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత

వచ్చిన దరఖాస్తులలో భాగంగా అర్హులైన ప్రతి వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తదనుగుణంగా ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. రేషన్ కార్డు అనేది ఒక చిరకాల కోరిక అని అన్నారు. రేషన్ కార్డులో కొత్తగా కుటుంబ సభ్యుల పేరు నమోదు చేసుకోవాలన్న ప్రక్రియ గతంలో లేదని ఈ ప్రభుత్వం వచ్చాక కొత్త వారిని రేషన్ కార్డులు నమోదు చేయడానికి నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం అందు బాటులోకి తీసుకొచ్చిందన్నారు. ప్రతి పేద వారు కడుపు నిండా సన్న బియ్యం తిన్నాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం గొప్ప కార్యక్రమం చేపట్టింద న్నారు. అనంతరం కలెక్టర్ కుచాన్పల్లి ప్రాథమిక పాఠశాలను పరిశీలించి విద్యార్థుల మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించే విధానాన్ని పరిశీలించారు. పాఠశాలలో వసతులు , పిల్లల సామర్థ్యాలు, నిర్వహణ తీరును పరిశీ లించి సంతృప్తి వ్యక్తం చేశారు. పశు వైద్య శాలను ఆయన తనిఖీ చేశారు పశువైద్యశా లలో డాక్టర్లు అందుబాటులో ఉండాలని కాలానుగుణంగా పశువులకు వచ్చే వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండి వ్యాక్సినేషన్ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజవంతమైన ఉచిత మెగా ఆరోగ్య శిబిరం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణ పేట్ యశోద కేర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో యశోద కేర్ హాస్పిటల్‌లో డాక్టర్ రాజ్ కుమార్ మరియు ప్రీతి రెడ్డి పర్య వేక్షణలో బుధవారం శస్త చికిత్స, స్త్రీ వైద్యం పై నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య శిబిరంలో 200మంది పాల్గొన్నారు. వారికి ఉచిత రక్తపరీక్ష లతో పాటు మందులు అందించారు. అంతకు ముందు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు సరిత హరి నారాయణ్ బట్టడ్ ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని ప్రారంబించారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిభిరం లో పాల్గొన్నావారికి అల్పా ఆహార పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్ కార్యదర్శి సాయినాథ్ కోశాధికారి రాధ సదా నంద్ చారి బీం చందర్ గౌడ్ శ్రీనివాస్ లాహొటి కృష్ణమూర్తి డాక్టర్ సాయిబాబా సురేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



**హత్నూర, జులై 30 (జనం సాక్షి)** మండలంలోని కాసాల గ్రామ శివారులో గల రాయిఘడ్ చింతల్ హనుమాన్ మందిరం సమీపంలో బుధవారం అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.వేద పండితుల మంత్రోచ్చారణలతో శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి,డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి,లేబర్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్మన్ దేవేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘు వీరారెడ్డి,నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్ లతో పాటు ఆలయ నిర్మాణం నిర్వాహకులు, అయ్యప్ప భక్తులు శ్రీనివాస్ రెడ్డి,రాజు, శ్రీకాంత్, నాయకులు వెంకటేశం గుప్త, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, కొన్యాల వెంకటేశం,దుర్గా రెడ్డి,కొటంల వెంకటేశం తదితరులు భూమి పూజలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**కల్హేర్ జూలై 30 (జనం సాక్షి)**

కల్హేర్ మండలంలోని ఇంద్రానగర్, ఖానాపూర్ (కె)ఇందిరమ్మ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానానికి కాంగ్రెస్ మండల నాయకులు మల్ దొడ్డి తుకారం పాటిల్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని భూమి పూజ చేసినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలో అతీతంగా అర్హులైన వారికి ఇండ్లను మంజూరు చేస్తుందన్నారు. పంచాయతీ సెక్రెటరీ, పండరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బి. మచ్చేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష



**న్యాల్ కల్, జూలై 30 (జనం సాక్షి) :** మండలంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాల అమలుపై వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమీక్ష నిర్వహించారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీఓ శ్రీనివాస్ పర్యవేక్షణలో "ఇందిరమ్మ గృహ లక్ష్మి పథకం", ఉపాధి హామీ, ఇందిరా క్రాంతి పథం, తదితర ప్రభుత్వ పథకాలు అమలుపై గ్రామాల వారిగా సమీక్ష నిర్వహించారు. త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలను పూర్తి అయ్యేలా ఆయా గ్రామాలకు చెందిన గ్రామ పంచాయతీ అధికారులు దృష్టి సారించాలని ఎంపీడీవో ఆదేశించారు. కార్యక్రమంలో గృహ నిర్మాణం మండల ఏఈ శివ, ఉపాధి హామీ ఎపిఓ రంగారావు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్రస్థాయి అధికారులు హాజరయ్యారు.




## సీఈఐఆర్ టెక్నాలజీతో ఫోన్లు భద్రం

**హుస్నాబాద్, జూలై 30 (జనంసాక్షి) :** హుస్నాబాద్ డివిజన్ పరిధిలో గత కొన్ని రోజుల నుండి దొంగలించబడిన 13 ఫోన్లను సిఈఐఆర్ టెక్నాలజీతో రికవరీ చేసి ఏసిపి కార్యాలయంలో ఏసిపి సదానందం సంబంధిత బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం దరఖాస్తు గడువు పొడిగింపు

**సంగారెడ్డి, జులై 30 (జనం సాక్షి)**
అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం దరఖాస్తు గడువు పొడిగించడం జరిగిందని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి అఖిలేష్ రెడ్డి బుధవారం తెలిపారు. జిల్లాలోని షెడ్యూల్డ్ కులములకు (ఎస్.సి) చెందిన అభ్యర్థులకు 2025-2026 సంవత్సరమునకు విదేశాలలో విద్యా అభ్యసించుటకు గాను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా దరఖాస్తు 31.08.2025 వరకు పొడిగించడం జరిగిందన జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ తెలిపారు. జిల్లాలోని అర్హులైన షెడ్యూల్డ్ కులములకు (ఎస్.సి) విద్యార్దిని/విద్యార్దులు ఆన్ లైన్ వెబ్ సైట్ http://telan-ganaepass.cgg.gov.in ద్వార దరఖాస్తు చేసుకోవాలిని తెలిపారు.


## నూతన హెచ్‌ఎంకు ఘనంగా సన్మానం



**మాగనూర్(జనం సాక్షి):** మండలంలోని వర్కూర్ గ్రామంలో బుధవారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నూతన ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన శంకర్‌ను గ్రామస్తులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి భీమప్ప, అనిల్ రెడ్డి, అశోక్ ,ఎజాస్ నర్సింహ గ్రామస్తులు పాల్గొన్నారు.

## విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు సురేఖకు నామాజీ అభినందన

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
నారాయణ పేట జిల్లా నూతన విశ్వహిందూ పరిషత్ అధ్యక్షురాలుగా ఎన్నికైన బి సురేఖ రాంబాబును బుధవారం నారాయణపేటలో బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు నాగురావు నామాజీ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాగురావు నామాజి మాట్లాడుతూ డాక్టర్ రాంబాబు అనతి కాలంలోనే హైందవ సమాజం ఉన్నతికి కృషి చేశారని అన్నారు. భర్త ఆశయ సాధన కోసం జిల్లా వి ఎచ్ పి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సురేఖకు అండదండగా నిలబడతామని తెలిపారు. ఆశయ సాధన కోసం ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు కె సత్య యాదవ్, పట్టణ బిజెపి అధ్యక్షులు వినోద్ కుమార్, మండల బిజెపి మాజీ అధ్యక్షుడు సాయిబన్న తదితరులు పాల్గొన్నారు.





# ఎరువులను అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు

**- డిసిఎంఎస్ ఎరువుల షాపు ఆకస్మిక తనిఖీ**


**- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

**సంగారెడ్డి ప్రతినిధి జులై 30 (జనం సాక్షి) :** ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య హెచ్చరించారు. బుధవారం సంగారెడ్డి మండలం పోతిరెడ్డిపల్లి డిసిఎంఎస్ ఎరువుల షాపును జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆకస్మిక తనిఖీ చేసారు. ఫర్టిలైజర్ షాపులో యూరియా స్టాక్‌ను పరిశీలించారు. రోజువారీగా స్టాకు వివరాలు బోర్డుపైన ప్రదర్శించాలని అన్నారు. ఈపాస్ మిషన్ ద్వారానే రైతులకు ఎరువులు అమ్మాలన్నారు. అనంతరం ఒక రైతుతో కలెక్టర్ ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎరువులను అధిగ ధరకు ఎమ్మార్పీ రేటు కన్నా ఎక్కువ రేటుకు అమ్మారని తెలియజేయడంతో జిల్లా కలెక్టర్ యూరియాను రైతులకు అధిక ధరకు విక్రయించినందుకు షాపును సీజ్ చేయమని డిఏఓ కు కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ప్రస్తుతం ఎరువుల కొరతలేదని, ఎవరైనా కృత్రిమ ఎరువుల కొరతను సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. రైతులు డీలర్ల వద్ద కొనుగోలు చేసే విత్తనాలు ఎరువులకు సంబంధించిన రసీదులను విధిగా తీసుకోవాలని సూచిం చారు. అదేవిధంగా ఫర్టిలైజర్ దుకాణదారులు విధిగా తమ స్టాక్ బోర్డును అందరికీ కనపడే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎరువుల కొరత తలెత్తకుండా అధికారులు వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ ,మండల వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా సమస్యలపై కలెక్టర్‌కు వినతి

**న్యాల్ కల్ కస్తూర్బా గురుకులాన్ని సందర్శించిన ఆస్మా**

**న్యాల్ కల్, జూలై 30, (జనం సాక్షి) :**
న్యాల్ కల్‌లోని కస్తూర్బా గురుకుల పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలపై నేరుగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య దృష్టికి తీసుకువెళ్లారు. బుధవారం జహీరాబాద్ నియోజకవర్గపు మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆస్మా, నాయకురాలు కొత్తపల్లి శారదా రెడ్డిలతో కలిసి.. ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్, మాజీ మంత్రి, జహీరాబాద్ పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ చంద్రశేఖర్‌ల ఆదేశాల మేరకు గురుకులాన్ని సందర్శించారు. గురుకులంలో విద్యార్థినీలకు అందుతున్న విద్య, ఆహారం, పలు సౌకర్యాలను నేరుగా ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీలతో అడిగి వివరాలను తెలుసుకున్నారు. స్నానాలకు వేడినీరు, ఇతర అవసరాలకు నీటి సమస్య, తాగేందుకు శుద్ధిజలం, తదితర సమస్యలను పలువురు విద్యార్థినీలు సమస్యలను ఆస్మా దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యలను సానుకూలంగా స్పందించిన ఆస్మా.. వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి చరవాణి ద్వారా వివరించారు. అందుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్.. గురుకులంలో నెలకొన్న పలు సమస్యలను నేరుగా లిఖిత పూర్వకంగా తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ వివరించినట్లు సమాచారం. అనంతరం ఆస్మా బృందం పార్టీ శ్రేణులు గురుకులంలోని వంటశాల గది, శౌచాలయాలు, భోజన శాల, వంట సామాగ్రి నిలువచేసే గది, పాఠశాల ఆవరణ, పారిశుద్ధ్యన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థినీలతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు మల్లికా రెడ్డి, స్నేహ, ఆసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.




# మెరుగైన వైద్య సేవలకు ప్రభుత్వం కృషి

**గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో రూ. 3 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం**



**గద్వాల నడిగడ్డ,జులై 30 (జనం సాక్షి)**
జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో లిక్విడ్ ఆక్సిజన్ ట్యాంక్, వెపరైజర్‌కు సంబంధించిన మౌలిక నిర్మాణ పనులు, సీసీ రోడ్, సిటీ స్కాన్ రోగుల కోసం వేటింగ్ షెడ్‌లను గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ శాసన సభ్యులు విజయుడుతో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని తెలిపారు. రోగులకు అత్యవసర పరిస్థితిలో వైద్యము ఆక్సిజన్ వెంటనే అందించేందుకు 300 పడకలకు సరిపడా ఆక్సిజన్ ప్లాంట్‌ను టీఎస్ఎమ్ఐడీసీ ద్వారా రూ. 2.65 కోట్లు ప్రభుత్వ నిధులతో నిర్మించడం జరిగిందని, దీని ద్వారా ప్రాణాపాయ స్థితుల్లో ఉన్న రోగులకు తక్షణ సహాయం అందించడం సాధ్యమవుతుందని అన్నారు. రేడియాలజీ విభాగంలో సేవలు పొందేందుకు వచ్చే రోగులు,ముఖ్యంగా వృద్ధులు,గర్భిణీలు వేచి ఉండేందుకు సిటీ స్కాన్ బ్లాక్ వద్ద నూతనంగా రూ. 8.90 లక్షల వ్యయంతో వేటింగ్ హాల్‌ను నిర్మించామని తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో రూ. 10 లక్షల వ్యయంతో సి.సి రోడ్డు,భద్రతా ఫెన్సింగ్ వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచినట్టు వెల్లడించారు. మరో రూ. 40 లక్షలు డీఎంఎఫ్‌టీ నిధుల కింద ఉపయోగించామని వివరించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో 300 పడకలే ఉన్నప్పటికీ, దీన్ని 550 పడకల పెంచేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు మెరుగైన వైద్యం అందించే విధంగా వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని అన్నారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సదుపాయాలను ప్రజలు పూర్తి




స్థాయిలో వినియోగించుకోవాలని అన్నారు. గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఆధునిక వైద్య పరికరాలు, అత్యవసర సేవలు, శుభ్రమైన వాతావరణం కల్పించడంలో పూర్తి స్థాయిలో కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రం లోనే మొట్ట మొదటిగా గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంటును ఏర్పాటు చేయడంతో ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రూ. 2.65 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్ ప్రారంభంతో, ఆసుపత్రిలోని 300 పడకల వరకు ఉన్న రోగులకు అవసరమైనంత ఆక్సిజన్‌ను నిరంతరంగా అందించే సదుపాయం కల్పించబడిందని తెలిపారు. గతంలో అత్యవసర చికిత్స కోసం రాయచూర్ లేదా కర్నూల్ వంటి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని,ఇప్పుడు ప్రజలు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక వైద్య వసతులతో చికిత్స పొందుతున్నారని తెలిపారు. జిల్లాలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునీకరించడంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదుపాయాలను ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్వ హనుమంతు, ఆసుపత్రి సూపరిడెంట్ ఇందిర, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర్, టీ.ఎస్.యం.ఐ.డి.సి డి.ఈ శ్రీనివాసులు, ఆసుపత్రి సిబ్బంది,స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంలో నిర్లక్ష్యం.. హెచ్ఎంకు జారీ

**గద్వాల నడిగడ్డ, జులై 30 (జనం సాక్షి)**
విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించకపోతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. బుధవారం గద్వాల మండలంలోని గోనుపాడు గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు,వంటగది, త్రాగు నీరు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి ఇప్పటి నుండే ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా వారి హాజరును స్వయంగా పరిశీలించారు. విద్యార్థులు పూర్తి శ్రద్ధతో చదువుపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజన తనిఖీలో మెనూ ప్రకారం భోజనం అందించకపోవడంతో, ప్రధానోపాధ్యాయురాలికి మెమో జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు మెనూ ప్రకారం ప్రతి రోజు పౌష్టికాహారం



ఇవ్వాలని, ఆహార పదార్థాలు నాణ్యంగా ఉండేలా చూడాలన్నారు. వంట కోసం తాజా కూరగాయలు, నాణ్యత గల సరుకులు మాత్రమే వినియోగించాలన్నారు. వంటశాల ప్రదేశం,వంట పాత్రలు ఎప్పుడూ శుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన, రుచికరమైన ఆహారం,ఆరోగ్యం అందించాలని, ఇట్టి విషయంలో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. విద్యార్థుల హాజరును సాంకేతికంగా పర్యవేక్షించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ వ్యవస్థను నిత్యం వినియోగించాలని అన్నారు. యుడైస్ ఎంట్రీలు సమయానికి అప్‌డేట్ చేయాలని



సూచించారు. పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

## విజేతలకు మెడల్స్ అందజేసిన పట్టణ సీఐ రమేష్

**సంగారెడ్డి టౌన్ జూలై 30 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ 11వ తెలంగాణ రాష్ట్ర జూనియర్, సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లను హన్మకొండలోని జెఎన్ స్టేడియంలో అండర్-14, 16, 18, 20 బాల బాలికలు సీనియర్ పురుషులు, మహిళలు నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లాల వారీగా అథ్లెటిక్స్ ఎంపికలను సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో సెలెక్షన్ ట్రయల్స్ లను అథ్లెటిక్స్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి మహమ్మద్ జావిద్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పోటీలను అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ మహమ్మద్ సోహెల్ అలీ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ సీఐ రమేష్ కుమార్ పాల్గొన్నారు. పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మెడల్స్,మెమెంటోస్‌లను అందజేశారు. సంగారెడ్డి జిల్లా నుండి వాటర్ పోలోలో జాతీయ స్థాయిలో ఎంపికైనం దుకు మహమ్మద్ అబ్దుర్ రెహమాన్ సిద్దిఖ్‌కు అభినందనలు తెలియజేస్తూ శాలువాతో సన్మానించి పట్టణ సీఐ రమేష్ మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల వల్ల విద్యార్థులకు మానసిక ఉల్లాసం, శారీరక ధృఢత్వానికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారు రాష్ట్ర ,జాతీయ స్థాయిలో పాల్గొనేందుకు ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ సందర్భంగా జావిద్ అలీ మాట్లాడుతూ పోటీలలో విజేతలుగా నిలిచిన వారందరికీ అభినందనలు తెలియజేశారు. మునుముందు మరిన్ని విజయాలు సాధించాలని తెలియజేశారు. గెలుపొందిన విజేతలు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి విజయాలు సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివైస్ ఓ కాసిం బేగ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అశ్విని, ఆసిఫ్,స్విమ్మింగ్ కోచ్ శేషు కుమార్, కృష్ణ, పీడీలు, పి ఈ టీలు, డి ఎస్ ఏ సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.






## కాంగ్రెస్ జెండా ఎగురవేసిన మంత్రి వాకిటి

**అమరచింత, జూలై 30 (జనం సాక్షి)**

అమరచింత మున్సిపాలిటీ పరిధిలోని చంద్ర నాయక్ తండ లో రాష్ట్ర పశు వర్ధక పాడి పరిశ్రమ క్రీడలు యువజన మత్స్యశాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తాండ లో కాంగ్రెస్ జెండాను ఎగరవేశారు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వెన్నెముక లాంటివారు, తండాలో పలు కార్యక్రమాల్లో పాల్గొని వారి వెంట కళ్ళు గీత డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్ర నాయక్ ఎస్టీ సెల్ అధ్యక్షులు హనుమంతు నాయక్ గ్రామ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

## నేషనల్ హ్యూమన్స్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ మండల కన్వీనర్‌గా ప్రవీణ కుమారి



**రాయికోడ్, జూలై 30 (జనం సాక్షి) :** నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ మండల కన్వీనర్‌గా సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం రామోజిపల్లి గ్రామానికి చెందిన మున్నూరు ప్రవీణ కుమారి నియమి తులయ్యారు. ఈసందర్భంగా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాంతీయ కార్యాల యంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ జాతీయ చైర్మన్ మహతాబ్ రాయ్, తెలంగాణ ప్రెసిడెంట్, ఇండియా ఇంచార్జీ సర్వేందర్, తెలంగాణ స్టేట్ చైర్మన్ అబ్దుల్ రహీం, వైస్ చైర్మన్ పై పందరి ఆదేశానుసారంగా బుధవారం నాడు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ కృష్ణ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించి కమిటీలను నియమించారు. ఈ సమావేశంలో మండల ఉమెన్ వింగ్ కన్వీనర్‌గా ప్రవీణ కుమారిని నియమించి నియామకపత్రం అందజేశారు. అనంతరం జిల్లా ప్రెసిడెంట్ బైండ్ల క్రిష్ణ మాట్లాడుతూ రాయికోడ్ మండలంతో పాటు ప్రతి గ్రామంలో విద్య, వైద్యం, ఆరోగ్యం, న్యాయం, రెవెన్యూ , రైతు, మహిళ సమస్యలపైన స్పందించి వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అలాగే విద్యార్థులకు, ప్రజలకు న్యాయం చే యాలని చూడాలని సూచించారు. నూ తనంగా నియమకమైన నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ రాయికోడ్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ మున్నూరు ప్రవీణ కుమారి మాట్లాడుతూ తనకు ఇంతటి బాధ్యతలు అప్పగించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ జాతీయ, రాష్ట్ర, జిల్లా బృందానికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని వివిధ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో గిరిజన విద్యార్థులకు ప్రవేశం దరఖాస్తుల ఆహ్వానం

**సంగారెడ్డి, జూలై 30 (జనం సాక్షి)**

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట, రామంత పూర్‌లో 2025 - 26 విద్యా సంవత్సరంలో 1వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో 6 గురికి (బాలురు- 3 , బాలికలు -3) విద్యార్థిని విద్యార్థుల ప్రవేశము కొరకు దరకాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి వి. నీలిమ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు తేది :01-06-2018 నుండి 31-05-2019 లోపు జన్మించినవారై ఉండలని తెలిపారు ఆసక్తి గల వారు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తు ఫారము నింపి రెండు ఫోటోలతో పాటు సంబందిత తహసిల్దార్‌చే దృవీకరించబడిన మీ సేవ నుండి పొందిన కులము, ఆదాయము నివాస దృవీకరణ సర్టిఫికెట్, విద్యార్థి పుట్టిన తేది దృవీకరణ పత్రముతో పాటు తల్లి తండ్రుల సంవత్సర ఆదాయము గ్రామ పరిధిలో రూ. 1,50,000/-, పట్టణ పరిదిలో రూ. 2,00,000/- మించి ఉండరాదన్నారు. ఒరిజినల్ దృవీకరణ పత్రములు విదిగా జతపరచవలసి ఉంటుందన్నారు. దరఖాస్తు ఫారములు ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ 2వ అంతస్తు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము, సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో పని వేళలో ఉచితంగా పొందవచ్చని తెలిపారు. దరఖాస్తులను తేది:-08-08-2025 సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయములో స్వీకరించనున్నట్లు తెలిపారు. అదే విదంగా తేది:13-08-2025 రోజున ఉదయం 11:00 గంటలకు జిల్లా కలెక్టర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థుల తల్లి తండ్రుల సమక్షములో, ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో డ్రా తీసి ఎంపిక చేయడం జరుగుతుందని. ఈ అవకాశామును జిల్లా గిరిజన విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులు సద్వినియోగం చేసుకోగలరని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి వి. నీలిమ కోరారు.

## కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తం : ఎస్సై

**కృష్ణ, జూలై 30 (జనం సాక్షి):**



కృష్ణ నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కృష్ణ ఎస్సై నవీద్ తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు నారాయణపూర్ డ్యాం 25 గేట్లు ఎత్తినందున పై నుండి నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తున్నందున జూరాల డ్యాం నుండి 12 గేట్లు ఎత్తినందున నారాయణపేట జిల్లా, కృష్ణా మండలంలోని కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కృష్ణ ఎస్సై ఎస్ ఎమ్ నవీద్ తెలిపారు.బుధవారం ఉదయం కృష్ణ ఎస్సై కృష్ణానది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించి వరద ఉధృతంగా ప్రవహిస్తున్నందున నది పరివాహక ప్రాంత ప్రజలు కృష్ణ మండలం, గుర్జాల్, హిందూపూర్, వాసు నగర్, ముడుమల్ మొదలగు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండి కృష్ణానది లోకి చేపలు పట్టడానికి, ఇతర పొలం పనులకు, పశువులను మేపడానికి వెళ్లరాదని, పిల్లలు సరదాగా ఈత కొట్టడానికి, సెల్ఫీ ఫోటోలు దిగడానికి వెళ్లరాదని పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో సంబంధిత పోలీసు అధికారులకు లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

# కాంగ్రెస్ నేతలకు దిశా నిర్దేశం చేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంజ మల్లేశం



**చేర్యాల జులై 30 (జనంసాక్షి) :**

చేర్యాల మండలంలోని గురుజకుంట గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చుంచు బాలరాజు ఆధ్వర్యంలో జనగామ డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం, చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి పాల్గొని మాట్లాడారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత పేద, బడుగు, బలహీన వర్గాలకు మేలు చేస్తుందని, గురుజకుంట గ్రామంలో ఇప్పటి వరకు 20 లక్షల సిసి రోడ్స్, 8 ఇందిరమ్మ ఇల్లు గ్రామంలో రైతు రుణమాఫీ, సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ బడుగు బలహీన వర్గాలకు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి బంధిగా రాకేష్ కృష్ణన్, మాజీ సర్పంచ్ రంగు శివశంకర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ తాటికొండ వేణుగోపాల్, నల్ల పోచమ్మ దేవస్థానం చైర్మన్,గూడెపు మహేష్,జనగామ నియోజకవర్గం సోషల్ మీడియా కోకన్వీనర్ తాటికొండ సదానందం, ఆరుట్ల వినీత్,చేర్యాల మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మమ్మద్ ఖలీమ్ పాష, గురుజకుంట గ్రామస్తులు, కాశెట్టి ఉపేందర్, కాశెట్టి బాలరాజు,మెరుగు ఆదినారాయణ, కాశెట్టి గోపాల్,మహమ్మద్ హలీం, దర్శనం ప్రశాంత్, కల్లాటి రాములు,దండు అంజయ్య,దర్శనం రాజేష్, చుంచు కరుణాకర్,కాశెట్టి శంకర్, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 13న ఛలో హైదరాబాద్ చేయూత పెన్షన్ దారుల మహా గర్జన

- ఎమ్మార్పీఎస్ మద్దూరు మండల అధ్యక్షులు గడిపే రవి

**చేర్యాల (జనంసాక్షి) జులై 30 :**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బుధవారం సలాకాపురం గ్రామంలో చేయూత పెన్షన్ దారుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మద్దూరు మండల అధ్యక్షులు గడిపే రవి హాజరై మాట్లాడారు. తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో వికలాంగుల పెన్షన్ 6000 వేల రూపాయలకు, చేయూత పెన్షన్లు 4000వేలు పెంచుతామని హామీ ఇచ్చి 19నెలలు గడిచిన పెన్షన్లు పెంచ కుండా మోసం చేసిన రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ ఆగస్టు 13న హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో జరుగు వికలాంగుల మొత్తం చేయూత పెన్షన్ దార్ల మహా గర్జన విజయవంతం చేయాలని కోరారు.





## మంచి నీటి పైప్లైన్ ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి

**అమరచింత జూలై 30 (జనం సాక్షి) :** మండల పరిధిలోని చంద్ర నాయక్ తండ దీప్లా నాయక్ తండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన తండాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ బుధవారం నాడు చంద్ర నాయక్ తండాలో బోర్వెల్ మంచినీటి సరఫరా పైప్ లైన్‌కి ఎస్, డి,ఎఫ్, నిధుల నుండి 11 లక్షల 90 వేలు రూపాయలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ క్రీడలు యువజన మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. అనంతరం బడి పిల్లలకు పాఠ్య పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ వనపర్తిజిల్లా ప్రధాన కార్యదర్శి అయుబు ఖాన్, మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, ఎస్సీ సెల్ శ్యామ్ ప్రకాశం, తిరుమలేష్, ఎస్టీ సెల్ హనుమంత్ నాయక్, హరీష్ నాయక్,అమరచింత మండల తాసిల్దార్ రవికుమార్, ఆర్ఐ గోపాల్, ఎంపీడీవో శ్రీరామ్ రెడ్డి, ఎంపీఓ నరసింహయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాన్‌కుర్తికి ఎమ్మెల్సీ కవిత రాక



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట జిల్లా డామరిగిద్ద మం డలం కాన్ కూర్తికి జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వస్తున్నట్లు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బాపాన్ పల్లి శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 11 గంటలకు కనుకుర్తి గ్రామానికి చేరుకుం టారని తెలిపారు. నారాయణ పేట్ - కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో భాగంగా అక్రమ భూసేకరణ చేస్తున్నందుకు రైతులు పోరా టం చేస్తున్న సందర్భంగా కానుకుర్తీ రిజర్వాయర్‌లో దాదాపు 800 ఎకరాలు భూములు పోతున్నాయనీ మొత్తం ప్రాజెక్ట్‌లో 1957 ఎకరాలు భూములు కోల్పోతున్న రైతులు ఉన్నారని తెలిపారు. రైతులకు మద్దతుగా నిలిచి వారందరరికి ప్రభుత్వం మెరుగైన నష్ట పరిహారం యివ్వాలనీ రైతులకు మద్దతుగా డిమాండ్ చేయనున్నారని తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన సీపీఐ నాయకులు

**చేర్యాల జులై 30 (జనంసాక్షి) :**
ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు అందె అశోక్ బుధవారం నాయకులతో కలిసి పరామర్శించారు. మండలంలోని ముస్త్యాల గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు చేరాల బాలయ్య (83) అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి 25 కిలోల బియ్యం అందజేశారు. చేర్యాల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బొడ్డు గౌరీ శంకర్ కుమారుడు భరత్ (20) రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి సంతాపం తెలిపి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చేర్యాల పట్టణానికి చెందిన గీత కార్మిక సంఘం జిల్లా నాయకుడు కూరెళ్ల యాదగిరి గౌడ్ కుమారుడు తిరుపతి గౌడ్ (53) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనారోగ్యా నికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సిపిఐ పట్టణ మాజీ కార్యదర్శి ముస్త్యాల శంకరయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల కమిటీ సభ్యులు గూడెపు సుదర్శన్, మనేపల్లి కిష్టయ్య, కర్రె నర్సిరెడ్డి, చేర్యాల స్వామిదాసు, హరీష్, రాములు, తదితరులు ఉన్నారు.



# అల్లంపూర్ చౌరస్తా గురుకుల పాఠశాలలో వసతులు కల్పించాలి

**- చేతులెత్తి మొక్కుతున్న విద్యార్థుల సమస్యలు తీర్చండి - పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే విజయుడు**




**మానవపాడు, జులై 30 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా, ఉండవెల్లి మండల పరిధిలో అలంపూర్ చౌరస్తాలోని మహాత్మ జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు బుధవారం గద్వాల కలెక్టరేట్‌కి పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిం చాలంటూ అలంపూర్ చౌరస్తా మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర పాఠశాల విద్యార్థులు రోడ్డు ఎక్కారు. తమ గోడు కలెక్టర్‌కు చెప్పుకునేందుకు గద్వాలకు కాలినడకన ర్యాలీగా బయలుదేరారు. పదవ తరగతికి చెందిన 56 మంది విద్యార్థులు 44వ జాతీయ రహదారిపై పాదయాత్ర చేపట్టి తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తూ కలెక్టరేట్‌కు బయలుదేరారు. నడిచి వెళుతున్న విద్యార్థులను పోలీసులు నిలువరించి.. అలంపూర్ సీఐ రవిబాబు, ఉండవెల్లి ఎస్ఐ శేఖర్, మానవ-పాడు ఎస్సై చంద్రకాంత్ అక్కడికి చేరుకొని.. విద్యార్థుల సమస్యలపై ఆరతిశారు. మీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని విద్యార్థులకు నచ్చజెప్పిన వారిని ప్రత్యేక వాహనంలో పోలీసులు విద్యార్థులను పాఠశాలకు చేర్చడం జరిగింది. పాఠశాల వద్ద అధికారులు, విద్యార్థులతో సమావేశమై విద్యార్థులు చెప్పిన సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వారు గురువారం జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించి సమస్యలను పరిష్కరిస్తారని వారు చెప్పడంతో విద్యార్థులు శాంతించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అగ్ర వ్యక్తం చేసిన ఎమ్మెల్యే విజయుడు ఈ సందర్భంగా ఇట్టి విషయమును తెలుసుకున్న వెంటనే గురుకుల పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యే విజయుడు గురుకుల పాఠశాలలోని సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమునకు చేతులెత్తి మొక్కుతున్న విద్యార్థుల సమస్యలు తీర్చండి అని అన్నారు. విద్యార్థులకు మనోధైర్యం చెప్పిన ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో ప్రధానంగా పురుగుల అన్నం పెడుతున్నారని ప్రతిరోజు ఉప్పు నీటిని తాగుతున్నట్లు, మరుగుదొడ్లు సరిగా లేకపోవడంతో వ్యవసాయ పొలాల వెంట వెళ్లి కాల కృత్యాలు తీర్చుకుంటున్నట్లు ఎమ్మెల్యే విజయుడు దృష్టికి విద్యార్థులు తీసుకొచ్చారు. ఈ సమస్యలను విని చలించిన ఎమ్మెల్యే విజయుడు చేతులెత్తి మొక్కుతున్న విద్యార్థుల సమస్యలను త్వరగా పరిష్కరించి నాణ్యమైన విద్యను అందించాలని అధికారులను వేడుకుంటున్నాను అన్నారు.. గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, జిల్లా ఇన్చార్జి మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూస్తానని ఎమ్మెల్యే విద్యార్థులకు హామీ భరోసా ఇచ్చారు.. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన గురుకుల పాఠశాలను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పూరితంగా విద్యార్థులకు మౌలిక వసతులను కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. గురుకుల పాఠశాలలో బడుగు బలహీన వర్గాల పిల్లలు అధిక శాతం ఉన్న వారి సంక్షేమం కోసం సమస్యలను పరిష్కరించడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఉండవెల్లి మండల నాయకుడు పుల్లూరు గజేందర్ రెడ్డి, బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురవపల్లయ్య, తదితరులు ఉన్నారు.

## గ్రామ దేవతలు ప్రజలకు రక్షణ కవచాలు

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి, జూలై 30 (జనంసాక్షి):** ప్రతి ఊరూ, వాడల్లో వెలిసిన గ్రామ దేవతలు ప్రజలకు రక్షణ కవచాలుగా తోడ్పడుతా యని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభివర్ణించారు. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డుకు చెందిన మెట్టుపల్లి లోని మహిమాన్విత పోచమ్మ అమ్మవారి నూతన ఆలయ ప్రారంభం, విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు మూడు రోజు లుగా అత్యంత వైభవంగా జరిగాయి. ఆ ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన బుధ వారం దీక్ష హోమం, ప్రతిష్ఠ హోమంలలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ నిరంజన్ రెడ్డికి గ్రామస్థులు సాదరంగా ఆహ్వానం పలికి సన్మానించారు. నిరంజన్ రెడ్డ మాట్లాడుతూ గ్రామదేవతలు దుష్టశక్తుల నుండి వచ్చే అనర్థాలను తొలగించి, గ్రామానికి రక్షణ కవచాలుగా నిలుస్తాయని, గ్రామ దేవతల పండుగలు ప్రజలలో భక్తిప్రత్తులు, ఐక మత్యం పెంపొందిస్తాయని అన్నారు. ఘన ంగా పోచమ్మ అమ్మవారి ఆల యాన్ని, ప్రతి ష్టను నిర్వహించిన నిర్వాహ కులను అభినం దించారు. చిట్యాల రాము సింగ్నమోని గోపాల్, రంగం ఆంజనేయులు, గోకం బాలరాజు, గట్టన్న, బాలపీరు, నరసింహ, రంగం రాములు,వాకిటి బాల్ రామ్, వాకిటి శాంతి తదితరులు పాల్గొన్నారు.



# కారు ఢీకొని ఆవు మృతి



**ఊర్కొండ జులై 30 (జనం సాక్షి) :** కారు ఢీకొని ఆవు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని కల్వకుర్తి-జడ్చర్ల ప్రధాన రహదారిపై పెట్రోల్ బంక్ సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. ఊర్కొండకు చెందిన బాధిత రైతు ఆకుల నరేష్ తెలిపిన వివరాల ప్రకారం ఉపాధి కోసం పాడి ఆవుల పోషణ చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నన్నాడు. రోజు వారీగా బుధవారం ఆవులను పొల ములో మేపుటకు తీసుకొని వెళుతుండగా జాతీయ రహదారి దాటుతున్న క్రమంలో కారు వేగంగా వచ్చి అవును బలంగా ఢీ కొట్టడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందినదని అన్నారు. ఆవు మృతిపై ఫిర్యాదు అందలేదని ఎస్ ఐ కృష్ణదేవ తెలిపారు.

## నేడు అర్హులైన ప్రతి లబ్ధిదారుడుకి రేషన్ కార్డు


**- తాసిల్దార్ ప్రమీల**



**ఉప్పునుంతల జనం సాక్షి :**
అర్హులైన ప్రతి లబ్ధిదారుడు రేషన్ కార్డు అందిస్తామని తాసిల్దార్ ప్రమీల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉప్పునుంతల మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలకు చెందిన రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకొని అర్హులైన ప్రతి ఒక్కరు నేడు ఉప్పునుంతల మండల కేంద్రంలోని కొత్త యశోద ఫంక్షన్ హాల్లో రేషన్ కార్డులు తీసుకోగలరని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరవుతున్నారని వారు తెలిపారు. ప్రతి గ్రామానికి చెందిన రేషన్ డీలర్లు బాధ్యత వహించి రేషన్ కార్డు అర్హులైన లబ్ధిదారులను మండల కేంద్రానికి తీసుకుని రావాలని వారు సూచించారు. ఇప్పటికే అర్హులైన రేషన్ కార్డుల జాబితాను విడుదల చేయడం జరిగిందని వారు ఒక ప్రకటన తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామీణ అభివృద్ధి సాధ్యం







### గ్రామ గ్రామాన రేషన్ కార్డుల జాతర

### ఒకే రోజు 22968 రేషన్ కార్డుల పంపిణీ

### పదేళ్లుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బిఆరెస్

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి బ్యూరో జులై 30 జనంసాక్షి**

వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఖిల్లా ఘనపురం, పెద్దమందడి, వనపర్తి మున్సిపాలిటీ, వనపర్తి మండలలకు సంబం ధించి బుధవారం 22968 రేషన్ కార్డులను లబ్ధిదారులకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అందజేశారు. ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో 3489 మంది లబ్ధిదారులకు, పెద్దమందడి మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో 4843 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు.అదేవిధంగా వనపర్తి మండలం వనపర్తి మున్సిపాలిటీకి సంబంధించి పట్టణంలోని ఎంబి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో 14635 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 10 సంవత్సరాల బిఆరెస్ పాలనలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు మంజూరు చేసిన పాపాన పోలేదని విమర్శించారు.నేటి ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల పంపిణీతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందన్నారు.గ్రామ గ్రామాన వందల వేల సంఖ్యలో కొత్త రేషన్ కార్డులు మంజూరు అవ్వడంతో నిరుపేదలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం నేడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం, రేషన్ కార్డుల పంపిణీతో నిరుపేదలు గ్రామాలలో ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. వనపర్తి నియోజకవర్గంలో నాయకులు తనతో అభివృద్ధితో పోటీపడాలని అనవసరమైన విమర్శలు చేయకూడదని ఎమ్మెల్యే సూచించారు. ఇప్పటికే 1000 కోట్ల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనులు వనపర్తిలో కొనసాగుతున్నాయన్నారు. దాదాపు మరో 300 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను త్వరలోనే చేపట్టబోతున్నట్లు తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో గత 40 సంవత్సరాలలో లేని నికృష్ట పాలన గత పదివేలలో కొనసాగిందని, పదేళ్లలో కబ్జాలపై దృష్టి పెట్టారే తప్ప అభివృద్ధిపై పెట్టలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో తీసుకువచ్చిన సాగునీటి కాలువలకు బొక్కలు పెట్టి తామే నీరు తెచ్చామని పేర్లు మార్చుకొని తిరిగినంత మాత్రాన అది సార్ధకం అయిపోదని దూషించారు.కాంగ్రెస్ సర్కార్ పాలనపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనునిత్యం విమర్శలు చేసే కేటీఆర్‌కు ఎమ్మెల్యే నేరుగా సవాల్ విసిరారు. వనపర్తి నియోజకవర్గానికి నేను ఎమ్మెల్యే ఎలాగో కేటీఆర్ కూడా ఎమ్మెల్యే లేనని ఎమ్మెల్యే స్థాయి నాయకుడికి ముఖ్యమంత్రి సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై ఎలాంటి చర్చకైనా తాము సిద్ధంగా ఉన్నామని ఎక్కడికైనా వస్తామని ఎమ్మెల్యే కేటీఆర్ కు నేరుగా సవాల్ విసిరారు. నేటి ఇందిరమ్మ రాజ్యంలో మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఈ క్రమంలోనే మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాల భాగ స్వామ్యంతో ఆర్టిసి బస్సులు కొనుగోలు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులుగా నియమించి ప్రధానోపాధ్యాయులకు సైతం హాజరు తీసుకునే పవర్ మహిళలకు ఇచ్చింది నేటి రేవంత్ సర్కార్ అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని, పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పౌర శాఖ అధికారులులిబి బిలివిశ్వనాథ్, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీని వాస్ గౌడ్, ఘన్పూర్ సింగిల్బండ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, సాయి చరణ్ రెడ్డి, క్యామరాజు, వెంకట్రావు, మండలాధ్యక్షుడు విజయ్ కుమార్, రమేష్, పెద్దమందడి మండలానికి చెందిన వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, వనపర్తి మండల పట్టణ నాయకులు మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, మైనార్టీ నాయకులు రహీం, వనపర్తి మండల అధ్యక్షులు రవి కిరణ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, మున్సిపల్ మాజీ అధ్యక్షులు మహేష్, పట్టణ మాజీ కౌన్సిలర్లు సమన్వయకర్త లక్కాకుల సతీష్,ఆయా మండలాల తాసిల్దారులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డబ్బులు పోయాక బాధపడటం కంటే ముందే జాగ్రత్త పడటం మంచిది

- అత్యాశకు పోయి విలువైన డబ్బును వృధా చేసుకోవద్దు
- డి.ఎస్పీ. మొగులయ్య

**గద్వాల నడిగడ్డ, జులై 30 (జనం సాక్షి)**

కొత్త కొత్త పోకడాలతో జరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసలలో డబ్బులు పోయాక బాధపడటం కంటే ముందే జాగ్రత్త పడటం మంచిదని, అత్యాశకు పోయి విలువైన డబ్బును వృధా చేసుకోవద్దు అని డీఎస్పీ వై. మొగులయ్య ప్రజలకు సూచించారు. గట్టు మండలంలోని చిన్నోనిపల్లి గ్రామాన్ని బుధవారం డీఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో సమావేశమై వివిధ ముఖ్యమైన సైబర్ నేరాలు, లా అండ్ ఆర్డర్, డయాల్ -100, షీ టీంపై అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా డి.ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాల నుండి తప్పించుకోవడానికి అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అలాగే, మహిళల రక్షణ, భద్రత కోసం రూపొందించబడిన "షీ టీమ్స్" కార్యక్రమం గురించి గ్రామస్థులకు వివరించారు. మహిళలు ధైర్యంగా తమ సమస్యలను షీ టీమ్స్ ద్వారా తెలియజేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్లు వాడాలని ప్రజలకు సూచించారు.



డయల్ 100 ద్వారా వెంటనే పోలీసు సహాయం అందుతుందని,అలాగే డయల్ 1930 నంబర్ ద్వారా సైబర్ నేరాలు లేదా ఆన్‌లైన్ మోసలపై ఫిర్యాదు చేయవచ్చని వివరించారు. ఈ సమావేశం ద్వారా పోలీసు శాఖ, గ్రామస్థుల మధ్య నమ్మకాన్ని పెంపొందించడమే లక్ష్యం అన్నారు. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు,నేరాలు కనిపించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గట్టు ఎస్సై,పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో ఉత్పత్తుల ప్రదర్శన



**హుస్నాబాద్, జూలై 30(జనంసాక్షి) :** హుస్నాబాద్ పట్టణంలో బుధవారం మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులు మున్సిపల్ ఆవరణంలో ప్రదర్శించారు. మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి,స్త్రీనిధి వివిధ బ్యాంకుల ద్వారా స్వయం ఉపాధి రుణాన్ని మంజూరు చేస్తూ వారి ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు,ఓబిలు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థిని పరామర్శించిన ఎమ్మెల్యే విజయుడు





**మానవపాడు, జులై 30 (జనం సాక్షి) :** కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఆస్పత్రి నుంచి ఇంటికి వెళ్లిన విద్యార్థినితల్లిదండ్రులతో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఫోన్లో మాట్లాడి పరామార్శించారు. ఉండవెల్లి మండలంలోని కలుగొట్ల గ్రామం కేజీబీవీ పాఠశాల విద్యార్థిని దాక్షాయినిని బుధవారం పాము కాటుకు గురైంది. కేజీబీవీ అధికారులు విద్యార్థిని చికిత్స నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. కర్నూలు జిల్లా కేంద్రంలోని, ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయుడు ఆస్పత్రికి వెళ్లారు. అయితే చికిత్స అనంతరం తల్లిదండ్రులు విద్యార్థిని మెన్నిపాడు గ్రామానికి తీసుకెళ్లినట్లు వైద్యులు తెలిపారు. దీంతో ఎమ్మెల్యే ఆస్పత్రి నుంచే విద్యార్థిని తల్లిదండ్రులతో ఫోన్లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ధైర్యాన్ని నింపారు. ఎమ్మెల్యే వెంట ఉండవెల్లి మండల నాయకుడు పుల్లూరు గజేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం




**హుస్నాబాద్, జూలై 30 (జనంసాక్షి) :** హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందికి బి.పి, షుగర్, గుండెకి సంబంధించిన ఈసీజీ, 2డి ఈకో టెస్టులు నిర్వహించారు. ఈ మేరకు మున్సిపల్ ఉద్యోగులకి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ తెలిపారు.

## ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్‌ను సన్మానించిన గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**గద్వాల నడిగడ్డ, జూలై 30 (జనం సాక్షి)**

ఉమ్మడి పాలమూరు జిల్లా మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు మండల మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా భాద్యతలు స్వీకరించిన సందర్భంగా బుధవారము యం.డి.రహిమతుల్లాను జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దపల్లి అల్వాల రాజశేఖర్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అరగిద్ద బాలకృష్ణ నాయుడు, ధరూర్ రవి,అయ్యప్ప,అంజిరెడ్డి తదితరులు ఆత్మకూరు మార్కెట్ యార్డ్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.





## ప్రతి వ్యక్తి పౌరహక్కులను కాపాడుకోవాలి

- గ్రామాలలో అన్నివర్గాలవారు కలిసిఉండాలి
- గాధిర్యాల్‌లో అవగాహన కల్పించిన ఎస్ఐ,ఆర్ఐ

**మహమ్మదాబాద్ /గండిడ్ జులై 30 (జనంసాక్షి) :** ప్రతి వ్యక్తి పౌర హక్కులను కాపాడుకోవాలని మహమ్మదాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి, ఆర్ఐ హైమద్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోగాధిర్యాల్ గ్రామంలో పౌర హక్కులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,పౌరులకు ఉన్న తమ హక్కులను అందరు కలిసి కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ అన్ని కులాలవారీగా మతాల వారిగా కలిసి ఉండాలని సూచించారు. ముఖ్యంగా విహేలలో ఆలయాల్లో అన్ని వర్గాలవారు కలిసి ఉండాలని సూచించారు.మతాలను అందరూ గౌరవించుకోవాలని,హొటల్లో రెండు గ్లాసుల పద్ధతి ఉండరాదు అన్నారు. అంటరాని తనం ఎక్కడైతే ఉంటుందో అక్కడ అరాచకాలు అల్లర్లు ఉంటాయని అలాంటి వాటికి కావీయకుండా అందరూ కలిసి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హాజీ గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ మాతృమూర్తికీ నాయకుల నివాళులు

**ఊర్కొండ జులై 30, (జనం సాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాతృమూర్తి బాదావత్ శాంతమ్మ ఇటీవలే మృతి చెందారు. బుధవారం ఊరుకొండ మండలం జకినాలపల్లి మాజీ ఎంపీటీసి శంకర్ మండల నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ స్వగ్రామం జనగామ జిల్లా సురారం చేరుకొని ఆమే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిజె బాలు (గుడి గాని పల్లి , చింత స్వామి మాదిగ తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షులు , గుర్రం యాదగిరి స్టేషన్ ఘనపూర్( మాజీ జెడ్పిటిసి) రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## కారు ఢీకొని ఒకరు మృతి



**సదాశివపేట జూలై 30(జనం సాక్షి)**
ముంబై జాతీయ రహదారి పై మద్దికుంట చౌరస్తా సమీపంలో బుధవారం కారు ఢీకొన్న ప్రమాదంలో కర్ణాటక కు చెందిన వ్యక్తి (లోకేష్) మృతి చెందాడు. పోలీసులు అందించిన వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రానికి చెందిన లోకేష్ సదాశివపేట మండల పరిధిని మద్దికుంట చౌరస్తా సమీపంలో రోడ్ దాటుతుండగా మారుతి వ్యాగన్ఆర్ కార్ బలంగా ఢీకొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.

## పాఠశాలకు పోడియం బహుకరణ

**పాపన్నపేట, జులై 30 (జనంసాక్షి) :**
కుర్తివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008-09లో చదివిన పూర్వ విద్యార్థులు బుధవారం ఆ పాఠశాలకు పోడియంను బహుకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రావు పూర్వ విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ చేయూతనం దించాలని ఆయన అన్నారు. ఈసందర్భంగా పాఠశాల సిబ్బందితో పాటు పూర్వ విద్యార్థులు నవీన్ రెడ్డి,క్రిష్ణ, బాలయ్య,సతీష్,సిఆర్పీ దేవయ్య తదితరులు ఉన్నారు.




# 30వ వార్డును సుందరంగా తీర్చిదిద్దిన వాకిటి శ్రీధర్



**వనపర్తి,జూలై30(జనంసాక్షి):** స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డు అభివృద్ధిలో ఆ వార్డు కౌన్సిలర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్‌ను రానున్న ఎన్నికల్లో మళ్ళీ గెలిపించుకుంటామని స్థానికులు హామీ ఇచ్చారు. బుధవారం ఓటమి ఎరుగని నాయకుడని,అందుకే వరుసగా 5 సార్లు కౌన్సిలర్‌గా గెలిచారని పేర్కొన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ శ్రేణులు పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ ఆధ్వర్యములో బుధవారం 30వ వార్డులో పర్యటించి, ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ దుర్గంధభరితంగా ఉండడమే కాకుండా, ముళ్ళ పొదలు, కంప చెట్లతో దుర్భేధ్యంగా ఉన్న 30వ వార్డును సుందరంగా తీర్చిదిద్దానని అన్నారు. 30వార్డ్ విభజనలో అన్యాయం జరిగిందని, తాను ఎన్నికైన నాటికి ఈ ప్రాంతం ఔట్ స్కర్ట్‌లో ఉండి రోడ్లు, విద్యుత్తు మంచినీటి సరఫరా డ్రైనేజీలు లేక చాలా ఇబ్బందిగా ఉండేదని అన్నారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డ అధికారులతో నాకు ఉన్న సానిహిత్యంతో అత్యధిక నిధులు సాధించి సి.సి రోడ్లు,డ్రైనేజీలు, విద్యుత్తు,మిషన్ భగీరథ పథకం ద్వారా మంచి నీళ్లు సమకూర్చి అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపామని తెలిపారు. 30వార్డ్ నుండి మున్సిపాలిటీకి అత్యధిక రెవెన్యూ అందుతుందని కాబట్టి ప్రజా ప్రతినిధులు,అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మిగిలిపోయిన పనులు మంజూరు చేయాలని కోరారు. ఈ పర్యటనలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి,మాజీ కౌన్సిలర్స్ ఉంగ్లంతిరుమల్, నాగన్న యాదవ్,గులాం ఖాదర్ ఖాన్,స్టార్ రహీమ్, ఇమ్రాన్,మురళీ సాగర్,నీలస్వామి, నందిమల్లరమేష్,బాగ్యరాజ్, జానం పేట శ్రీనివాసులు,యుగంధర్ రెడ్డి,నందిమల్ల సుబ్బు,సూర్యవంశం.గిరి,మస్త్రీ శ్రీను, అనిపటి రాము,గోకం శివ,రామకృష్ణ,ఎం.డి.మహబూబ్, బాలరాజు, కుమ్మరి రామస్వామి,తోటశ్రీను పాల్గొన్నారు.

## శంకర్ గౌడ్ సేవలు చిరస్మరణీయం





**వనపర్తి బ్యూరో జూలై 30 జనంసాక్షి**
యాపర్ల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన పలుస శంకర్ గౌడ్ సేవలు చిరస్మరణీయం అని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ జి.వామన్ గౌడ్ అన్నారు. బుధవారం పెబ్బేరు మండలం యాపర్ల జడ్పీ హైస్కూల్‌లో జరిగిన ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వామన్ గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అన్నిటికన్నా పవిత్రమైనదని చక్కటి సమాజాన్ని ఏర్పరచటంలో ఉపాధ్యాయుల పాత్ర గణనీయమైనదని ఆయన వివరించారు. 36సంవత్సరాల తన ఉపాధ్యాయ జీవితంలో విద్యార్థుల అభ్యున్నతికి పాఠశాలల అభివృద్ధికి శంకర్ గౌడ్ ఎంతో కృషి చేశారని వామన్ గౌడ్ కొనియాడారు. పెబ్బేర్ మండల విద్యాశాఖాధికారి జయరాములు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడికి శంకర్ గౌడ్ ఒక మార్గదశి అని అన్నారు.ఆయన ఉపాధ్యా యుల సమస్యలపై పాఠశాలల వసతులకోసం మంచి పోరాటం సాగించిన గొప్ప వ్యక్తి ఆయన అని పేర్కొన్నారు. ఈనాటి కార్యక్రమానికి కొత్తకోట మాజీ ఎంపీపి గుంత మౌనిక,పెబ్బేరు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కరె స్వామి,స్థానిక మాజీ సర్పంచులు నరేందర్ రెడ్డి, ఆనంద్ వీపనగండ్ల ఏంఇఓ నరసింహ, ప్రధానోపాధ్యా యులు నరసింహ రావు, ఎవి రావు, సరస్వతీ, వేంకటరమణ, రమేష్ బాబు, విజయవర్ధిని, బసన్న, ఉపాధ్యాయ సంఘ నాయకులు బుద్ధారెడ్డి, సూర చంద్ర శేఖర్, కళాకారులు ఉమా మహేష్, సర్వారెడ్డి,వెంకటేష్ ఉపాధ్యాయులు వెంకటేష్ మొయినుద్దీన్, ఈశ్వర్ రెడ్డి శ్రీధర్ బాలమ్మ ఇందిర స్వరాజ్యం బాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేసిన డిఆర్డిఓ



**చారకొండ, జూలై 30(జనంసాక్షి)**
మండలంలోని జూపల్లి గ్రామంలో నర్సరీలను, పోస్ట్ ఆఫీస్‌లోను పెన్షన్లను రికార్డులను డిఆర్‌డిఓ చిన్న ఓబులేష్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనమాస ఉత్సవాలలో భాగంగా గ్రామాలలో మొక్కలు నాటి సంరక్షించుకోవాలని ఆయన సూచించారు. నర్సరీల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని నాణ్యమైన విత్తనాలు నాటి నర్సరీల సంరక్షణ పట్ల చిత్తశుద్ధితో పనిచేయాలని పంచాయతీ కార్యదర్శులకు క్షేత్రస్థాయి పరిశీలకులకు సూచించారు. గ్రామాలలో పారిశుద్ధ్య మురుగు కాలువలు తదితర అంశాలపై పంచాయతీ కార్యదర్శులకు సూచనలు చేశారు. పోస్ట్ ఆఫీస్ లోను రికార్డును పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు. పింఛన్ దారులకు ఎప్పటికప్పుడు పింఛన్లు అందజేయాలని ఆయన తెలిపారు. గ్రామంలోని హెల్త్ సెంటర్ ను పరిశీలించి గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు లాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం శ్రీనివాసులు, ఏపీఓ లక్ష్మయ్య, టీఏ యాదయ్య, ఎఫ్ ఎ లక్ష్మయ్య తదితరులు ఉన్నారు

## ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఒకరికి తీవ్ర గాయాలు



**చారకాండ, జూలై 30 (జనంసాక్షి)**
ద్విచకు వాహనం అదుపు తప్పి ఒకరు తవు గాయల పాలైన సంఘటన జాపల్లి గ్రామ శివారులోని పద్మావతి గార్డెన్ వద్ద బుదవారం చోటు చేసుకుంది.శంకర్, నరేష్ ఆనే ఇద్దరు వక్తులు కల్వకుర్తి వచ్చి తిరిగి దేవరకొండ వెళుతున్నారు. ఈ క్రమం లో ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడడంతో శంకర్ అనే వ్యక్తి కుడి చేయి విరగటం జరిగింది. స్థానికులు గమనించి 108 అంబులెన్స్‌కు సమచారం ఇచ్చి చికిత్స నిమిత్తం కల్వకుర్తికి తరలించారు.

## తాండ వాసుల నీటి కష్టాలు తీర్చిన ఎమ్మెల్యే

**రాజాపూర్, జులై 30 (జనంసాక్షి) :** మండల పరిధిలోని నాన్ చెరువు తాండాకు నీటి కష్టాలు ఉన్నాయని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళగా తమ కార్యకర్తల సహకారంతో తాండలో ఎక్కడ బోరు వేయ లో, తెలుసుకొని కార్యకర్తలు అక్కడే ఉండి బోరు వేయించి తాండ వాసుల నీటి కష్టాలు తీర్చారు. కార్యక్రమంలో శ్రీనివాస్ నాయక్, వెంకట్, చిల్యా తదిరులు పాల్గొన్నారు.



# నేడు పుల్గర్ చర్లలో నిఘా నేత్రాల ప్రారంభం

**- హాజరుకానున్న జిల్లా ఎస్పీ గిరిధర్ రావు**




**వీపనగండ్ల, జులై 30 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండలం పుల్గర్ చర్ల గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు పూర్తి చేసిన గ్రామ యువకులు, సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిర్ధర్, డి.ఎస్.పి వెంకటేశ్వర్ రావు, ఎం కృష్ణ సిఐ, వీపనగండ్ల ఎస్సై కే రాణి పుల్గర్ చర్ల గ్రామంలో ప్రారంభిస్తు న్నట్లు రైతు కమిటీ సభ్యులు తెలిపారు.గ్రామ అభివృద్ధికై గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ నాయకుల చొరవతో గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి సహకరించే ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అన్నారు.గ్రామంలో గ్రామంలో సహకరించిన ప్రతి నాయకుడికి, పెద్దలకు, యువ కులకు, మహిళా సంఘాలకు, అమాలి కమిటీ సభ్యులకు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ఎలాం టి అసంఘటిత కార్య కలాపాలకు జరగకుండా నివారించే ఏకైక సాక్ష్యం సీసీ కెమెరాలు, ఈ కెమెరాలు ఆధారంగానే ఊరి లో ఏ కార్యక్రమం జరిగినా విషయాలు నిక్షిప్తంగా సీసీ కెమెరాలో రికార్డు అవుతాయని తెలిపారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమంలో సిసి కెమెరాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామంలో ఇప్పటివరకు 90 శాతం సీసీ కెమెరాలు ఏర్పాటు పూర్తి చేశామని రైతు కమిటీ సంఘం సభ్యులు తెలిపారు.

## స్థానిక సంస్థలలో వికలాంగుల నామినేట్ చేయడానికి ప్రత్యేక చట్టం చేయాలి

**చారకొండ, జులై 30 (జనంసాక్షి)**

స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిథ్యం కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలంటూ స్థానిక సంస్థల ప్రాతినిత్య సాధన కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాడు చారకొండ ఎంపీడీవో శంకర్ నాయక్‌ని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజస్థాన్ మరియు తమిళనాడులో మాదిరిగా ప్రాతినిత్యం కల్పించినట్లయితే వికలాంగుల అభివృద్ధికి అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు సమర్ధంగా అమలవుతాయని, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, వికలాంగుల పెన్షన్లను తదితర పథకాల కోటా ప్రకారంగా పూర్తిస్థాయిలో వికలాంగులకు అందుతాయని వికలాంగులు ప్రత్యక్షంగా పాలన వ్యవస్థలో భాగస్వాములు కావడం వల్ల సమస్యలు అధికారులకు స్పష్టంగా తెలియజేయగలరు తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నార్ధం అవుతున్నందున తక్షణమే నిర్ణయం తీసుకొని స్థానిక సంస్థలలో నామినేట్ ద్వారా వికలాంగులను నియమించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కావలి వెంకటయ్య దివ్యంగా నాయకులు సైదులు, శేఖర్, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలకు ఉచితంగా నీలి నాలుక వ్యాధి టీకాలు

**- టీకాలు వేస్తున్న జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్లు**

**మానవపాడు, జూలై 30 (జనం సాక్షి) :**

జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల పరిధిలో.. నారాయణపురం గ్రామంలో బుధవారం గొర్రెలకు ఉచితంగా నీలి నాలుక టీకాలను వేయడం జరిగినది అని పశు వైద్య అధికారులు అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్. పి.వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు అని మండల పశు వైద్యాధికారి డాక్టర్ పుష్పలత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన గొర్రెల పెంపకం దారులను ఉద్దేశించిప్రభుత్వం ద్వారా 30% గొర్రెలకు ఉచితంగా నీలి నాలుక టీకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 3 గొర్రెల



పెంపకం దారులకు సంబంధించిన 405 గొర్రెలకు టీకాలు వేయడం జరిగినది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి, డాక్టర్. పుష్పలత, డాక్టర్.హరిప్రియ, డాక్టర్ మల్లేష్, పశు వైద్య సిబ్బంది, భీమయ్య,బీసన్న, రామాంజనమ్మ, గోపాలమిత్రలు రాముడు, పరుశరాముడు, నారాయణపురం గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు పెంపకం దారులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

**పాపన్నపేట, జులై 30 (జనంసాక్షి) :** పాపన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారుల సమన్వయంతో ఈ కార్యక్ర మం నిర్వహించారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులపై గ్రామ ప్రజలకు వివరించారు. వెనుక బడిన వర్గాలకు,విద్యార్థులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల గూర్చి వివరించారు. ఈసందర్భంగా డిఎల్ పివో సురేష్ బాబు,ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,రెవెన్యూ



ఆర్ఐ శరత్,పంచాయతీ కార్యదర్శి నయీమ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్, నాయకులు నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతకు.. పోలీసుల ప్రాధాన్యం

**డీఎస్పీ వెంకటేశ్వర్లు**




**జడ్చర్ల, జులై 30 (జనం సాక్షి):** ప్రజల భద్రతకు పోలీసుల ప్రాధాన్యత ఉంటుందని, నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారిస్తామని డి.ఎస్.పి వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా ఎస్పీ డి జానకి ఆదేశాల మేరకు బుధవారం మహబూబ్ నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్మాస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రజా భద్రత - పోలీసుల బాధ్యత కార్యక్రమంపై అవగాహన నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన డీఎస్పీ వెంకటేశ్వర్లు కాలనీ పెద్దలు, యువకులు, విద్యార్థులతో మమేకమై మాట్లాడారు. గ్రామాలు, పట్టణాలు, మారుమూల ప్రాంతాలలోని ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, చట్టాలపై అవగాహన కల్పించడం, నేరాల నివారణకు ప్రజలను చైతన్యవంతం చేయడం వంటి అంశా లపై అవగాహన కల్పించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, వారికి పెద్దలు ఆదర్శంగా నిలవాలని, జిల్లాను నేర రహిత జిల్లాగా మార్చాలన్న జిల్లా ఎస్పీ డి జానకి సంకల్పాన్ని వివరించారు. దీంతో కాలనీ ప్రజలు పోలీస్ శాఖపై నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ప్రజలతో పోలీసుల భాగస్వామ్యం ద్వారా సమాజ శాంతి, శాంతి భద్రతలు మెరుగుపడతా యని, సమస్యలు ఉన్నచో నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. వన్ టౌన్ ఇనస్పెక్టర్ అప్పయ్య, ఎస్ఐ లు శీనయ్య, రషీద్, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుజాత, ఏఎస్ఐ మహమ్మద్ ఆరిష్ నవాజ్, సిబ్బంది, కాలనీవాసులు, యువకులు, విద్యార్థులు ఉపాధ్యా యులు, సురక్ష పోలీసు కళాబృందం సభ్యులు డి.రాములు, బి.జగదీశ్, బాలరాజు, షి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.




## చెడు అలవాట్లకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దు

**- మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్**

**చేర్యాల/మద్దూరు జులై 30 (జనంసాక్షి) :** మద్దూర్ లోని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ పాల్గొని మాట్లాడారు. షీ టీమ్ నిర్వహిస్తున్న విధులు, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాలతోపాటు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని తెలిపారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని, సామాజిక రుగ్మతల గురించి తెలిపారు. హుస్నాబాద్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి పూజలో పేట బిఆర్ఎస్ నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి కర్ణాటక రాయచూరులోని నవోదయ మెడికల్ కళాశాల ప్రాంగణంలో బుధవారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ మాస పవిత్రోత్సవం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో బిఆర్ఎస్ నారాయణపేట మండల అద్యక్షుడు వేపూర్ రాములు,మాజీ ఎం పి పి. అమ్మ కోళ్ల శ్రీనివాస్ రెడ్డి,మండల నాయకులు పాల్గొని స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## కబ్జాకు గురి అవుతున్న ప్రభుత్వ భూమి

**- సర్వేనెంబర్ 529లో కబ్జాకు గురవుతున్న భూమ**

**- తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు**

**మొగుడంపల్లి, జులై 30 (జనం సాక్షి) :** మండల పరిధిలోని ఔరంగనగర్ గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 529 అడవి భూమి కబ్జాకు గురి అవుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని, అధికారులు చూసి కూడా చూడనట్లు వ్యవహరిస్తున్నారని వాపోయారు. అడవుల విస్తీర్ణం పెంచేందుకు సంరక్షణ కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలను వేచిస్తూ హరితహారం పేరుతో మొక్కలను నాటిస్తుంటే, చెట్లతో కళకళలాడే దట్టమైన అడవులు అక్రమార్కుల గొడ్డలి వేటుకు నెలకొరుగుతున్నాయి. గుట్టుచప్పుడు కాకుండా రాత్రి వేళల్లో అడవులను నరుకుతూ వ్యవసాయ భూములుగా మారుస్తున్నారని గ్రామ ప్రజలు వాపోయారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనశ్రీ జట్టప్ప, ముకుంద రెడ్డి, కాజా, కరిముదిన్, రాములు, బక్కప్ప, అన్సర్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.





## శ్రీరంగాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో చైల్డ్ లేబర్, బాల్యవివాహాలు, సైబర్ అవగాహన

**- ఎస్సై రామకృష్ణ**

**శ్రీరంగాపూర్, జూలై 30 (జనం సాక్షి)**
శ్రీరంగాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్)లో బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల కార్మిక నిషేధం, బాల్యవివాహాల ప్రభావం, అలాగే సైబర్ ముప్పులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా పాల్గొన్న శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై రామకృష్ణ విద్యార్థులతో ముఖాముఖి చర్చ జరిపారు. ఆయన మాట్లాడుతూ, చైల్డ్ లేబర్, బాల్యవివాహాలు పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తాయి. ఇది నేరం, ఈ విషయంలో అందరూ జాగ్రత్తగా ఉండాలి, అని చెప్పారు.అలాగే సైబర్ ముప్పులపై విద్యార్థులకు వివరంగా అవగాహన కల్పించారు. సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలు, ఆన్లైన్ మోసాల నుంచి ఎలా రక్షించుకోవాలో సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు కూడా పాల్గొన్నారు.

## సిజనల్ వ్యాధి పట్ల తగిన జాగ్రత్తలు వహించాలి

**మహమ్మదాబాద్ జులై 30 (జన్మ సాక్షి) :**
సిజినల్ వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు వహించాలని గాధిర్యాల్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి నిఖిల్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలో గాధిర్యాల్ గ్రామంలో ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా పలురువు చిన్నారులు వృద్ధులు జ్వరంతో బాధ పడుతున్నాడు వారిని ఆసుపత్రికి పంపించారు. వర్షాకాలం సీజన్లో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఈగలు దోమలు దారి చేరకుండా తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. ముఖ్యంగా తాగునీరు, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చిన్న పిల్లలకు దోమలు కుట్టకుండా పగలు రాత్రి వేళలో దోమతెరలు లేదా జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతినెల మందులు వాడుతున్న వారు,బిపి,షుగర్, ఉన్నవారు హెల్త్ సెంటర్‌కు వచ్చి పరీక్షించుకొని వెళ్ళలని సూచించారు. ఇళ్ల పక్కన ఉన్న మురికినిట్టి కాలువలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ సిబ్బంది శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలిపారు.తాగునీరు సరిపరలో ఎక్కడ లీకేజీ లేకుండా మురుగునీరు నల్లల్లోకి రాకుండా. జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ.హైమద్, పంచాయతీ కార్యదర్శి హాజీ, ఏఎన్ఎం నిర్మల,ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## చెరువులో గుర్తుతెలియని శవం లభ్యం

**చేర్యాల జులై 30 (జనంసాక్షి):**
సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం గాగిల్లాపూర్ గ్రామంలోని పెద్ద చెరువులో బుధవారం గుర్తు తెలియని బయటపడడంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. గాగిల్లాపూర్ గ్రామానికి కూత వేట దూరంలో వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లే ప్రజలు చెరువుమత్తడికి దగ్గరగా నీటిలో గుర్తు తెలియని శవం కనబడడంతో గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఎవరో వ్యక్తులు చంపేసిన తరువాతే కాళ్లు, చేతులు తాడుతో కట్టివేసి, చెరువులో పడేసిన తరువాత శవం బయటకు రాకుండా బరువైన సామానుతో కట్టి చెరువులో పడేసినట్టు తెలుస్తుంది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు మద్దూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చనిపోయిన వ్యక్తి శవాన్ని బయటకు తీసి వివరాలు సేకరిస్తున్నారు.



## 44.694 మందికి లబ్ధి : కలెక్టర్

**పాపన్నపేట, జులై 30 (జనంసాక్షి) :** ప్రజల చిరకాల కోరిక నూతన రేషన్ కార్డులు తీసుకోవడమని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 9.964 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా, 34.730 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేశారని జిల్లాలో 44.694 మందికి కొత్త రేషన్ కార్డుల ద్వారా లబ్ధి చేకూరిం దని కలెక్టర్ అన్నారు. నూతన ఆహార భద్రత కార్డులను కలెక్టర్,ఆర్డీవో రమాదేవితో కలిసి లబ్ధిదారులకు అంద జేశారు. బుధవారం చిత్రియాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో చిత్రియాల్, గాజులగూడెం గ్రామాలకు చెందిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పాపన్నపేట మండలంలో 479 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయగా,2.342 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. డిఎల్ పివో సురేష్ బాబు,తహసీల్దార్ సతీష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు



ప్రభాకర్ రెడ్డి,నాయకులు ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సుంకేసులలకు పెరిగిన వరద నీరు

**సుంకేసుల జలాశయం ప్రాజెక్టులో 21 గేట్ల ఎత్తివేత**

**క్రమక్రమంగా పెరుగుతున్న వరద**



**రాజోలి, జులై 30 (జనంసాక్షి) :**
రాజోలి శివారులోని సుంకేసుల జలాశయానికి క్రమంగా వరద ప్రవాహం రోజు రోజుకి పెరుగుతోంది. బుధవారం ఎగువ నుంచి 1 లక్ష 25 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. దీంతో డ్యాంలోని 21 గేట్లను ఒక మీటరు మేర ఎత్తి 1,22,326 క్యూసెక్కుల నీటిని దిగువనున్న శ్రీశైలం జలాశయానికి విడుదల చేశారు. కేసీ కాలువకు 1,847 క్యూసెక్కులు విడుదల చేస్తుండటంతో డ్యాంలో ప్రస్తుతం 0.688 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లుగా జేఈ మహేంద్ర తెలిపారు.

**అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ**
సుంకేసుల జలాశయానికి భారీగా వరద నీరు విడుదలవుతుండటంతో నదీతీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజోలి ఎస్ఐ కె.గోకారి బుధవారం సూచించారు. యువత డ్యాం వద్ద వినూత్నంగా సెల్ఫీ దిగాలన్న కోరికతో చాలామంది తమ ప్రాణాలను కూడా కొల్పోతున్నారని, సెల్ఫీ మోజు నుండి విముక్తి పొందాలన్నారు. ప్రజలు నది వైపు వెళ్లరాదని, మత్స్యకారులు చేపల వేటకు నదిలోకి దిగరాదని హెచ్చరించారు.



## అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు సంజీరావుకు ఘన సత్కారం

**- రిటైర్డ్ పోలీసు అధికారులు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య**

**సంగారెడ్డి, జులై 30 (జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు సంజీరావు పదవి విరమణ సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో రిటైర్డ్ పోలీసు అధికారుల యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, రిటైర్డ్ ఎస్సై ఎల్లయ్య ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు సంజీరావు డిపార్ట్మెంట్ పరంగా ఎంతో కృషి చేశారని పూర్తి చేశారు. కార్యక్రమంలో గౌరవం అధ్యక్షులు కిష్టయ్య, విట్టల్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ స్వామి, జనరల్ సెక్రటరీ మహేష్,వైస్ ప్రెసిడెంట్ ఆఫజల్, ప్రభాకర్ రావు, జహంగీర్, ప్రభాకరరెడ్డి,మల్లికార్జున, ఈశ్వరయ్య,ఆశీఫ్, మాణికరెడ్డి, సురేష్,షరీఫ్,నర్సిములు, బ్రహ్మయ్య, బహుద్దీన్,ప్రభాకర్, యాదగౌడ్,మాజీద్, సుల్తానగౌరి,జయ శంకర్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల బలోపేతమే రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ ముఖ్య లక్ష్యం

**- టిపిసిసి ఉపాధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**నాగర్ కర్నూల్ ఆర్సీ, జూలై 30 (జనంసాక్షి):** స్థానిక సంస్థల బలోపేతమే రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ ముఖ్య లక్ష్యం అని టిపిసిసి ఉపాధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో నాగర్ కర్నూలు జిల్లా రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన ఆర్‌జిపిఆర్ఎస్ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల, స్థానిక సంస్థల బలోపేతం చేయాలన్నారు. తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు యువకులు కలిసి వచ్చేసా స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా నాలుగు నియోజకవర్గాల నుండి వచ్చిన నాయకులు మాజీ



ప్రజాప్రతినిధులు, మండల కోఆర్డినేటర్లు, యువకులు పాల్గొన్నారు.

## దర్జాగా భూకబ్జా.. పట్టించుకోని అధికారులు

**చేర్యాల జులై 30 (జనంసాక్షి):**
మండలంలోని కమలాయపల్లికి చెందిన గడ్డం తిరుపతి అనే రైతుకు అర్జున్ పట్ల గ్రామ శివారులో సర్వే నెంబర్ 248లో అతనికి పట్టా రిజిస్ట్రేషన్ 2.10 ఉంటుంది. కానీ అతని భూమి క్రింది భాగంలో ప్రభుత్వ వాగు శికం భూమి ఉంది. అధికారులను తప్పుదోవ పట్టించి ప్రభుత్వ భూమి 3.08 ఎకరాలు దర్జాగా కబ్జా చేసుకుని రైతు భరోసాతో పాటు, క్రాప్ లోన్ తీసుకున్నారని ఆరోపించారు. దీనిపై తహశీల్దార్ కు, ప్రజావాణిలో గ్రామ ప్రజలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమిని కబ్జా చేయడంతో పాటు పట్టా చేసుకొని ప్రజా సొమ్మును దుర్వినియోగం చేసిన అట్టి రైతుపై చర్యలు తీసుకుని వెంటనే రెవెన్యూ అధికారులు శికం భూమిని పరిశీలించి భూమిని పట్టానుండి తొలగించి ప్రజా సొమ్ముని కాజేసిన భూ కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

